21 నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి మూడు రోజుల్లో 21 నామినేషన్లు దాఖలు చేసినట్లుగా రిటర్నింగ్ అధికారి జి.రాజకుమారి శనివారం తెలిపారు. శనివారం నవతరం పార్టీ తరఫున రావు సుబ్రహ్మణ్యం మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. మొత్తంగా 15 మంది, 21 నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని తెలిపారు.

మహిళా సాధికారతకు చంద్రబాబు, లోకేష్ పెద్దపీట

– మంగళగిరి ఎన్నికల ప్రచారంలో నారా బ్రాహ్మణి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర ప్రజల కోసం టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తారని, ఈ విషయంలో ఆయనకు మరెవరూ సాటిరారని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో మంగళగిరి రూరల్ యర్ర బాలెం సంధ్య స్పైసెస్ కంపెనీని శనివారం ఆమె సందర్శించారు. డ్వాక్రా సంఘాల్లో ప్రస్తుతం కోటి మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని, డ్వాక్రా గ్రూపులు ఈ స్థాయికి చేరాయంటే అందుకు చంద్రబాబే కారణ మన్నారు. ఆర్థిక ఇబ్బందులు మహిళల విద్యకు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశంతో కలలకు రెక్కలు అనే కార్యక్రమాన్ని ప్రకటించారని, ఎంత పెద్ద చదువుకైనా బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణసౌకర్యం లభిస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో మీరంతా ఆయనను ఆశీర్వదించి మరింత మెరుగైన సంక్షేమ కార్యక్రమాలను పేదలకు అందిస్తారని బ్రాహ్మణి చెప్పారు.

అన్నా క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారు: గతంలో అన్నా క్యాంటీన్ ద్వారా రూ.5లతో మా ఆకలి తీరేది. జగన్ ప్రభుత్వం వచ్చాక అన్నా క్యాంటీన్లు ఎత్తేసి మా పొట్టగొట్టారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామంలో పబ్లిక్ టాయిలెట్లు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నామ న్నారు. నారా బ్రాహ్మణి స్పందిస్తూ మీ అందరికీ అండగా నిలిచేందుకే సూపర్-6 పథకాలను ప్రకటించారని, మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు చంద్రబాబు, లోకేష్ కృషిచేస్తారన్నారు. అన్ని సమస్యల పరిష్కారానికి లోకేష్ వద్ద సమగ్ర ప్రణాళిక ఉందన్నారు. అత్యధిక మెజారిటీతో లోకేష్‌ను అసెంబ్లీకి పంపాలని నారా బ్రాహ్మణి విజ్ఞప్తిచేశారు.

ఎమ్మెల్యే ఆర్కేకు అస్వస్థత

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అస్వస్థతకు గురయ్యారు. శుక్రవారం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిని మురుగుడు లావణ్య నామినేషన్ ర్యాలీ ప్రచార కార్యక్రమంలో విశ్రాంతి లేకుండా ఉత్సాహంగా పాల్గొని కార్యకర్తలను ఉత్తేజపరచిన ఎమ్మెల్యే ఆర్కే అస్వస్థతకు గుర య్యారు. శనివారం చికిత్స నిమిత్తం గణపతి నగర్‌లోని ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో చేరారు. వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యాధికారిని డాక్టర్ పి.అనూష ఆయనకు వడదెబ్బ తగిలినట్లుగా నిర్ధారించి సెలైన్ ఎక్కించారు. ఇదే వైద్యశాలలో విశ్రాంతిలో ఉన్నారు.

బీసీ సాధికార సమితి ఆధ్వర్యంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-మంగళగిరి : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన వేడు కలు బీసీ సాధికార సమితి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గుంటూరు పార్లమెంటు బీసీ సాధికార సమితి సభ్యులు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో మంగళగిరి పానకాల స్వామి దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు వందకు పైగా బైకులతో ర్యాలీగా పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం, బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి 75 కిలోల కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు గౌడ్, జొన్నాదుల వెంకట రామాంజనేయులు, చింతా వెంకటేశ్వర్లు, సింహాద్రి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పి.పి.యం.ఫొటో-1. ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి చెందిన ఫొటో కలదు.

విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి



విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యుత్ షాక్‌తో సూడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని గుండాలపాడు గ్రామ పరిధి పొలంలో శనివారం జరిగింది. రైతు తెలిపిన వివరాలు ప్రకారం గుండాలపాడు గ్రామానికి చెందిన దారా కిరణ్‌కుమార్‌కు చెందిన సుమారు రూ.75 వేల రూ.లు విలువ చేసే సూడి గేదె పొలం గట్టున మేత కోసం వెళ్ళి ప్రక్కనే ఉన్న పంట కాలువలోకి నీళ్ళు తాగేందుకు వెళ్ళి గట్టుపై ఉన్న విద్యుత్ స్థంబానికి తాకడంతో స్థంబానికి పాసైవుతున్న కరెంట్ షాక్‌తో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. తన గేదె మృతి చెందడానికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేకారణమని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువు

విశాలాంధ్ర-మంగళగిరి : వైసీపీ అరాచక పాలనలో ఆంధ్ర రాష్ట్రం అధోగతి పాలైందని జనసేన, టీడీపీ, బీజేపీ రాష్ట్ర మహిళా నేతలు విమర్శించారు. శనివారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, ఏపీ డ్వాకా, అంగన్‌వాడీ సంఘాల అధ్యక్షురాలు, టీడీపీ మహిళా నేత ఆచంట సునీత, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామినీ శర్మ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముఖ్య కారకులైన మహిళల్ని మోసగించిన ఘనుడు సీఎం జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు దండుకొని సీఎం జగన్ అధికారం చేజిక్కిం చుకున్నారన్నారు. మహిళలకు అన్యాయం జరిగితే గన్ను కన్నా జగన్ ముందు వస్తాడని మాట ఇచ్చి మహిళల్ని నమ్మించి మోసం చేశారని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

‘ఇండియా’ ఎంపీ అభ్యర్థి జంగాలను గెలిపించండి

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్ ఆద్మీ పార్టీలు బలపరిచిన ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌ను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ హమాలీ ఫెడరేషన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు చల్లా చిన్న ఆంజనేయులు పిలుపునిచ్చారు. స్థానిక నగర ముఠా కార్మిక సంఘం రేగుల రాఘవయ్య భవన్‌లో జరిగిన బండ్ల బజారు విభాగం కమిటీ సమావేశానికి పోనుగోటి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా చల్లా చిన్న ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు రావుల అంజిబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జంగాల చైతన్య, బండ్ల బజారు యూనియన్ నాయకులు పడిగపాటి వెంకటేశ్వర రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు, ఆదిబాబు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

22న పెమ్మసాని నామినేషన్

– గుజ్జనగుండ్ల నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన నామినేషన్ తేదీని ఖరారు చేశారు. ఈ నెల 22వ తేదీన గుంటూరు నగరంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఆయన తన నామినేషన్‌ను దాఖలు చేయడానికి కార్యాచరణ సిద్ధం చేసుకున్నారు. అందుకు గాను సోమవారం ఉదయం 8 గంటలకు స్థానిక గుజ్జనగుండ్ల నుంచి ర్యాలీగా బయలు దేరి, రాజేంద్రనగర్, బృందావన్ గార్డెన్స్, లక్ష్మీపురం, శంకర్ విలాస్, హిందూ కళాశాల కూడలి మీదుగా నగరం పాలెంలోని కలెక్ట రేట్ వరకు ర్యాలీ కొనసాగు తుంది. అనంతరం కలెక్టర్‌రేట్‌లోని జిల్లా రిటర్నింగ్ అధికారికి పెమ్మసాని తన నామినేషన్ అఫిడవిట్‌ను అందచేస్తారు. అదే రోజున గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి కూడా నామినేషన్ దాఖలు చేయాల్సి ఉండగా, ఈ నేపథ్యంలో ఆమె కూడా ర్యాలీలో పాల్గొంటారు. ఏడు నియోజకవర్గాల టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు, యువత, విద్యార్థి, ప్రజా సంఘ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, అందరి ఆదరాభిమానాలను అందజేయాలన్నారు.

22న ఇండియా కూటమి తూర్పు అభ్యర్థి మస్తాన్‌వలి నామినేషన్

విశాలాంధ్ర-గుంటూరు : ఇండియా కూటమి గుంటూరు తూర్పు అభ్యర్థి షేక్ మస్తాన్‌వలి ఈ నెల 22వ తేదిన నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు 22న ఉదయం 10 గంటలకు మణి హోటల్ సెంటర్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ర్యాలీగా బయలు దేరి వెళ్ళనున్నట్లు చెప్పారు. నగరంలోని ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పాతగుంటూరు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, వార్డు ప్రెసిడెంట్‌లతో మస్తాన్‌వలి శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి, నందివెలుగు రోడ్డు బ్రిడ్జి నిర్మాణానికి నిధుల మంజూరు, తూర్పులో వెలుగులు నింపడానికి ఐమాక్స్ లైట్ల ఏర్పాటు, పలు రహదారుల విస్తరణ, ఆటోనగర్‌లో మంచినీటి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు అన్ని కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయని గుర్తుచేశారు. మోదీ చుట్టూ తిరిగే వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు ఈ ఎన్నికలల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

వైకాపా ప్రభుత్వంలో దోపిడీకి కేరాఫ్ అడ్రస్

విశాలాంధ్ర-పొన్నూరు : వైకాపా ప్రభుత్వం దోపిడీకి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని సంఘం డైరీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచా రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక సమస్యలను ఏకరువు పెట్టారని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కమిషన్ల కోసం మాత్రమే పని చేసిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ ప్రభుత్వమని ఆయన పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వంలో ప్రజల కోసం కాకుండా కమిషన్ల కోసం మాత్రమే పని చేశారని దుయ్యబట్టారు. పొన్నూరు నియోజకవర్గానికి తాను ఏమి చేశాననేది ప్రజలకు తెలుసని, దాన్ని చూసి తిరిగి ఓటేయటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బుర్రు రామారావు, వెంకటేశ్వరరావు, షేక్ బాజీ సాహెబ్, కరిముల్లా, పవన్, బాబ్జి, పిన్నమనేని కోటేశ్వరరావు, పటాన్ అహ్మద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ గెలుపే నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అభివృద్ధి సంక్షేమ ఫలాలు కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సమానంగా దక్కాలంటే పరిపాలన వికేంద్రీకరణ జరగాలన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో సామాజిక న్యాయంతో కూడుకున్న సుపరిపాలన అందిస్తున్నట్లు నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరిశపోగు శ్రీనివాసరావు తెలిపారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితే తప్ప రాష్ట్రంలో సామాజిక న్యాయం కొనసాగదన్నది తమ నిశ్చిత అభిప్రాయంగా ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా...చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ఓటమే ధ్యేయంగా కృషి చేసేందుకు యావత్ మాదిగ జాతిని సిద్ధం చేసేందుకు రాష్ట్ర వ్యాప్త పర్యటనకు శ్రీకారం చుట్టినట్లు పరిశపోగు శ్రీనివాసరావు ప్రకటించారు. నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా విస్తృత స్థాయి సమావేశం శనివారం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా పరిశపోగు శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో సంపన్న వర్గాల పిల్లలకు మాత్రమే సొంతమైన కార్పొరేట్ స్థాయి ఇంగ్లీష్ మీడియం విద్య, జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత అణగారిన వర్గాలకు సైతం ఉచితంగా అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. సమావేశంలో నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సుంకర నాని, యువసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆకాశ్, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిశపోగు భరత్, రాష్ట్ర కార్యదర్శి గాలిముట్టు గురవయ్య, జిల్లా యువసేన అధ్యక్షుడు ధూపాటి అనిల్, నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ గుంటూరు నగర అధ్యక్షుడు దర్శనపు బాబు, గుంటూరు పశ్చిమ అధ్యక్షుడు పల్లెపోగు దేవా తదితరులు పాల్గొన్నారు.

కూటమి, వైసీపీ అభ్యర్థులను ఓడించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మతోన్మాద బీజేపీని, దానికి మద్దతు ఇస్తున్న టీడీపీ, జన సేన, వైసీపీలను రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓడిం చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. శనివారం మంగళగిరి సీపీఎం కార్యాలయంలో ప్రజానాట్యమండలి శిక్షణ శిబిరం జరిగింది. ఈ సమావేశానికి ప్రజా నాట్య మండలి నాయకులు డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రామారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బీజేపీ మతోన్మాద విధానాలతో దేశంలో అశాంతి నెలకొని ఉందని అన్నారు. సీఏఏ పేరుతో ప్రజలను మత ప్రాతిపదికన విడదీయ దానికి ప్రయత్నిస్తుందని విమర్శించారు. భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలకు విరుద్ధంగా పరిపాలన చేస్తుందని విమర్శించారు. బీజేపీ మరల అధికారంలోకి వస్తే రాజ్యాంగం మార్పు చేస్తారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఇండియా బ్లాక్ వేదిక అభ్యర్థిగా పోటీచేస్తున్న జొన్న శివశంకర రావును గెలిపించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎం.రవి, ఈమని అప్పారావు, అప్పారావు, ఎస్ఎస్ చేంగయ, గాదె సుబ్బారెడ్డి, పెద్దిరాజులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో చేసుకోవాలని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అభిలాషించారు. చంద్రబాబు జన్మదిన వేడుకలను పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ పార్లమెంటరీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు.

జిల్లా కార్యాలయంలో: స్థానిక టీడీపీ జిల్లా కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్ తదితర నాయకులు హాజరై కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మానుకొండ శివప్రసాద్, గోళ్ళ ప్రభాకర్, పానకాల వెంకట మహా లక్ష్మి, షేక్ మీరావలి,పోతురాజు చంద్రశేఖర్, లాం నవమి, నన్నపనేని విజయలక్ష్మి, తిరువళ్ళూరి పద్మావతి, మన్నవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి : మన్యశ్రీ చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యాల యాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. నాదెండ్ల మనోహర్, అన్నాబత్తుని జయ లక్ష్మి, పార్టీ శ్రేణులు తదితరులు కేక్ కట్ చేసి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కన్నెగంటి మురళీకృష్ణ, అన్నాబత్తుని శ్రావణ్‌కుమార్, ఈదర శ్రీనివాసరావు, కాకు మాను ఉపేంద్ర, పావులూరు రాంబాబు, రాము, పుల్లారావు, రాఘవేంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై ఫిర్యాదులను పరిష్కరించండి

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఉన్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఏపీ జేఏసీ గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి రోజాను శనివారం కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జేఏసీ ఘంటసాల శ్రీనివాసరావు, కన్వీనర్ శెట్టిపల్లి సతీష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ నాగూర్ షరీఫ్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు బసవ లింగారావు, వేలంగిణి రాజు, కళాధర్, పెదబాబు, ఆంజనేయులు, జానీ భాష, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను ఓటు వేయడానికి ప్రేరేపిస్తూ బంగూర్ సిమెంట్ ప్రచారం

విశాలాంధ్ర-గుంటూరు: దేశంలోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా స్ఫూర్తినిస్తూ కొత్త మల్టీమీడియా ప్రచారాన్ని బంగూర్ సిమెంట్ ప్రారంభించింది. ‘ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్’ అనే ఈ ప్రచారం, దేశాన్ని మరింత పటిష్టంగా చేయడంలో ప్రతి వ్యక్తి ఓటు యొక్క విలువను వెల్లడిస్తుంది. ఈ ప్రచారం వినూత్నమైనది ఎందుకంటే ఇది ప్రముఖ బాలీవుడ్ స్టార్ సన్నీ డియోల్ నటించిన మునుపటి బ్రాండ్ లాంచ్ ప్రచారానికి సీక్వెల్ గా ఇది వచ్చింది. ‘ఓట్ సాలిడ్, దేశ్ సాలిడ్’ అన్నది ప్రచారంలోని కీలక సందేశం.

డాక్టర్ దక్షిణామూర్తికి ప్రైడ్ ఆఫ్ తెనాలి పురస్కారం

విశాలాంధ్ర- తెనాలి : పట్టణానికి ప్రముఖ సీనియర్ వైద్యుడు, చైతన్యవేదిక అధ్యక్షుడు డాక్టర్ పాటిబండ్ల దక్షిణామూర్తికి ప్రైడ్ ఆఫ్ తెనాలి పురస్కారాన్ని ప్రదానం చేస్తున్నట్లు కళలకాణాచి వ్యవ స్థాపక అధ్యక్షుడు, సినీ మాటల రచయిత డాక్టర్ సాయిమాధవ్ బుర్రా శనివారం స్థానిక గాంధీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. తెనాలికి చెందిన కళలకాణాచి-విజయవాడకు చెందిన వేదగంగోత్రి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏప్రిల్ 21 ఆదివారం సాయంత్రం 6 గంటలకు శ్రీరామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరగనున్న కార్యక్రమంలో డాక్టర్ దక్షిణామూర్తికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. అనంతరం జరిగే కార్యక్రమంలో ఇదే వేదికపై పొన్నూరు రసఝరి వారి ‘గో టు హెల్’ సాంఘిక నాటక ప్రదర్శన జరుగుతుంది. ఈ నాటకాన్ని సినీ రచయిత, నటుడు కీ.శే. గొల్లపూడి మారుతీరావు రచించగా వై.యస్. కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారని సాయిమాధవ్ తెలియజేశారు. కళలకాణాచి ప్రధాన కార్యదర్శి చెరుకుమల్లి సింగా మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన అజో-విభో-కందాళం వ్యవస్థాపక అధ్య క్షుడు అప్పాజోస్యుల సత్యనారాయణ, వేదగంగోత్రి అధ్యక్షుడు జి.వి.ఎన్.ఆర్.ఎస్.ఎస్.ఎస్. వర ప్రసాద్, సుప్రసిద్ధ నాటక రచయిత డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు, ప్రముఖ సాహితీవేత్త ముత్తేవి రవీంద్రనాథ్ తదితరులు పాల్గొంటారని అన్నారు. విలేకర్ల సమావేశంలో రంగస్థల కళాకారుడు ఎం. రామలింగేశ్వర రావు, అయినాల మల్లేశ్వరరావు, కళల కాణాచి జాయింట్ సెక్రటరి కొండమూది రమేష్‌బాబు, కోశాధికారి దేవరపల్లి భవాని, బడుగు మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్ రోడ్ షో

విశాలాంధ్ర-తెనాలి : సీఎం జగన్‌మోహనరెడ్డి రాష్ట్రంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి చరిత్ర నిలిచి పోయే పాలన అందించారని అటువంటి గొప్పపాలనలో తాను కూడా భాగస్వామి అయినందుకు గర్వ పడుతున్నానని తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. శనివారం తెనాలి నియోజకవర్గ గ్రామాలు హాఫ్‌పేట, ఖాజీపేట, కొలకలూరు, నందివెలుగు గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులిచ్చి ఆహ్వానం పలికారు. పెద్దసంఖ్యలో యువత పాల్గొని ఆయనవెంట బైక్‌లపై పార్టీ జెండాలతో ప్రచారం చేశారు. కార్యక్రమంలో గ్రామపార్టీ శాఖలు, తెనాలి మండల అధ్యక్షులు, ఛైర్‌పర్సన్, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

విడదల రజిని నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-గుంటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థిగా విడదల రజిని శనివారం నామినేషన్ వేశారు. అశేష జనవాహిని మధ్య, భారీ ర్యాలీగా ఆమె నామినేషన్ వేసేందుకు వెళ్లారు. తొలుత ఇంటిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీగా చంద్రమౌళినగర్‌లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి కొరిటెపాడు, లాడ్జిసెంటర్, తాలూకా పోలీస్ స్టేషన్, శంకర్‌విలాస్ సెంటర్, ఏసీ కాలేజీ, హిందూ కాలేజి సెంటర్ మీదుగా నగర కార్పొరేషన్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఈఆర్వోకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ పూల దండలు, డప్పు వాయిద్యాలు, వినూత్న ప్రదర్శనలు, వందలాది వాయిద్య కళాకారులు, విచిత్ర వేషధారణలు దారి పొడవునా సందడి చేశాయి. కొరిటెపాడు సెంటర్‌లో 18వ వార్డుకు చెందిన మార్వాడీలు వస్త్ర కిరీటాన్ని మంత్రికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య, శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల అభివృదితోనే ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-తాడేపల్లి: విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి కూడా అత్యవసరమని తద్వారానే అత్యధిక ప్యాకేజీలతో ఉన్నత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ స్పష్టం చేశారు. వడ్డేశ్వరంలోని కె ఎల్ యూని వర్సిటీ క్యాంపస్‌లో శనివారం నిర్వహించిన క్యాంపస్ ప్లేసెమెంట్స్ సక్సెస్ మీట్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తలిదండ్రుల ఆశయాలను నిలబెట్టేలా విద్యార్థులు ప్లేసె మెంట్స్ సాధించడం గర్వకారణమని కొనియాడారు. సాంకేతిక విద్యా విధానంలో సృజనత్మాకత, పరిశోధన సరళి అవసరమని, నాణ్యమైన విద్యా విధానం విద్యార్థులకు అందుబాటులో ఉండటం సంతోషకరమని అన్నారు. 2024 ప్లేస్‌మెంట్ డ్రైవ్ లో బాగంగా కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో 2700 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ అన్నారు. ఇందులో 40 అంతర్జాతీయ ఉద్యోగాలు కాగా 129 అంతర్జాతీయ ఇంటర్న్ షిప్‌లు ఉన్నాయన్నారు. వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ సారధివర్మ, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్టూడెంట్స్ ప్రోగ్రెషన్, నైపుణ్యాల అభివృద్ధి డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, ప్లేసెమెంట్స్ విభాగం డీన్ డాక్టర్ ఎస్.బివి. ప్రసాద్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక తనిఖీలు : డీటీసీ షేక్.కరీం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సాధారణ ఎన్నికల ప్రక్రియలలో భాగంగా గుంటూరు డీటీసీ షేక్ కరీం ఆధ్వర్యంలో కాజా టోల్ ప్లాజా వద్ద రవాణా శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్టీఓలు గోపాల్, ప్రసాద్, ఎంవీఐలు రాఘవరావు, అనిల్ కుమార్, మల్లీశ్వరి, సంధ్యలు 35 కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు, 24 కంటైనర్ లారీలను ఆపి తనిఖీలు చేశారు. అనంతరం గుంటూరు డీటీసీ షేక్ కరీం మాట్లాడుతూ ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏవైనా సరుకులు చేరవేస్తున్నట్లయితే కేసులు నమోదు చేయడం జరుగుతుందని డ్రైవర్లకు హెచ్చరించారు. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. ఈ తనిఖీల్లో గుంటూరు ఆర్టీఏలు, ఎంవీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

– డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రతి గర్భిణీ స్త్రీకి వైద్యాధికారి మాత్రమే బీపీ చూడాలని, ప్రమాదకర గర్భిణీ స్త్రీలను వీలైనంత త్వరగా గుర్తించి బీపీ, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత పరీక్షలు చేయాలని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ కె.విజయలక్ష్మి వైద్యాధికారులకు ఆదేశించారు. ఈ మేరకు శనివారం గుంటూరు డీఎంహెచ్ఓ కార్యాలయం నందు ఉన్న సమావేశ మందిరం నందు డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు..సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న గర్భకోశ నిపుణులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు హెచ్‌వీ లేదా పీహెచ్‌ఎన్‌కు ట్యాగ్ చేసి కాన్పును పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా ఎస్‌డీసీ (సేఫ్ డెలివరీ క్యాలెండర్)డిస్‌ప్లే చేసి కాన్పులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలలో శిక్షకులు డాక్టర్ చరణ్ తేజ్, డాక్టర్ రేష్మ, డీపీహెచ్‌ఎన్‌ఓ కె.శాంతకుమారి, హెచ్ఈఈఓ కెపీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 11 / 2024

Between :
INDIAN BANK, Main Branch, Naaz Center, Guntur, Rep. by its Chief Manager. ...Applicant

AND

M/s.Mudra Cotton Traders, Rep. by its Proprietor-Thiyyagura Venkata Ratnam&Others. ...Defendants

To,
D-1:M/s.Mudra Cotton Traders, Rep. by its Proprietor-Thiyyagura Venkata Ratnam, W/o. Vemareddy.
D-2: Thiyyagura Venkata Ratnam, W/o. Vemareddy.
D-3: Thiyyagura Krishna Reddy, S/o. Vemareddy.
D-4: V.L. Narasimha Reddy, S/o.Vemareddy. All are R/o. Dr. No.52, Ankireddypalem, Guntur-522005.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **01-05-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 1141 / 2023

Between :
UCO BANK,Main Branch,9/1, Arundelpet, Guntur City,Guntur Dist, A.P.-522 002.Rep. by its Assistant General Manager. ...Applicant

AND

Shaik Vali Basha,S/o.Shaik Abdul Mastan&Others. ...Defendants

To,
D-1:Shaik Vali Basha,S/o.Shaik Abdul Mastan (Borrower and Mortgagor),R/o.Dr.No.9-8/3, Perecharla(Vil),Medikonduru(Md),Guntur- 522005.
D-2:Shaik Khaja Pyari, W/o.Shaik Vali Basha (Guarantor),R/o.Dr. No.14-91/1, Nehru Nagar, Visakhapatnam- 530040. Both are also R/o. Dr.No. 4-49,Tadikonda, Guntur-522336, Andhra Pradesh, Contact No. 9849929646.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act. 1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at 10.30am or at such time immediately thereafter according to the convenience of Tribunal on **10-05-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 204 / 2022

Between :
Canara Bank (e-Syndicate Bank),Brundavan Gardens Branch,Brundavan Gardens, Guntur City,Rep. by its Chief Manager. ...Applicant

AND

Gogisetty Siva Naga Raju, S/o.Ankamma Rao. (Borrower) & Others. ...Dependents

To,
D-1:Gogisetty Siva Naga Raju,S/o.Ankamma Rao. (Borrower), R/o. Flat No.304, 2nd Floor, Sri Sai Radha Madhava Brundavanam,D.No.399/1C1,Pothuru Village, Guntur -522 005.
D-2:Gogisetty Sirisha, W/o.Siva Naga Raju, (Borrower), R/o. Dr.No.4-2/2, Pothuru Village, Guntur Dist -522 005.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file return statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **11-06-2024** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

CHANGE OF NAME

I, **TALAKAYALA SARITHA** (Old Name), D/o. **IMADABATHUNI VENKATA APPARAO**, Resident of Flat No.303, Sai Venkateswara Towers, Ashok Nagar 4/3, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as **IMADABATHUNI SARITHA** (New Name) D/o. **IMADABATHUNI VENKATA APPARAO**. Hereafter my name is known as **IMADABATHUNI SARITHA** (New Name) D/o. **IMADABATHUNI VENKATA APPARAO**.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ADITYA BIRLA FINANCE(STSL), VIJAYAWADA BRANCH వారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు వద్దకు గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్ళపాడు గ్రామం డోర్ నెంబర్ 6-123 కాపురస్తులు షేక్ ఇస్మాయిల్ గారి కుమారుడు ఖాసిం గారు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి కొనుగోలు పై బుణం కొరకు నా క్లయింటును సంప్రదించి ఉన్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి రాజమండ్రి అర్బన్, సుంకర వారి వీధి, డోర్ నెం. [illegible]

సాంబెలు అంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, [illegible]
విజయవాడ. 20-04-2024

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్స్ కాపురస్తుడు సంకా రామకృష్ణ హరిప్రసాద్ గారి కుమారుడు సంకా విజయ్ కుమార్ గారి సంజాయిషీ మీదకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, గుంటూరు సిటీ, బృందావన్ గార్డెన్స్, డోర్.నెం.3-30-3 కాపురస్తులు దేవరశెట్టి సత్యనారాయణ గారి కుమారులు 1)దేవరశెట్టి ప్రసాద రావు,2)దేవరశెట్టి శ్రీనివాసరావు గార్లు విక్రయ దస్తావేజు నెం.3253/2012 యస్.ఆర్.ఓ.నల్లపాడు ద్వారా 1వ షెడ్యూలు ఆస్తి మరియు 3) దేవరశెట్టి సత్యనారాయణ గారి భార్య దేవరశెట్టి కామేశ్వరి గారు విక్రయ దస్తావేజు నెం.1939/2018 యస్.ఆర్.ఓ.నల్లపాడు ద్వారా 2వ షెడ్యూలు ఆస్తి సంక్రమించి సదరు ఆస్తులను వారి వారి స్వాధీనానుభవములలో ఉంచుకొని అనుభవించుచూ ఉన్న ఆస్తులను విక్రయించుటకు బహిరంగపరచగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడి సదరు దేవరశెట్టి ప్రసాద రావు వగైరాలకు కొంత క్రయధనం చెల్లించి ఉన్నారు. కావున దిగువ [illegible]

మంత్రి సాయి ప్రవీణ్ కుమార్, అడ్వకేట్
[illegible]

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

మాక్ ట్రైల్ నిర్వహించిన కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట: సార్వత్రిక ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి ఈవీఎంల తరలింపు, పోలింగ్ స్టేషన్ల వారీగా సిబ్బందిని ఆర్టీసీ బస్సులలో తరలింపును ప్రత్యక్షంగా పరిశీలించి ఎన్ని బస్సులు అవసరం అవుతాయో ఎన్ని స్కూలు బస్సులు అవసరమవుతాయి అనే అంశాన్ని క్షుణంగా పరిశీలించి మాక్ ట్రైల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వినాయకం, ఈవీఎం నోడల్ అధికారి అజయ్ కుమార్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాస్, ఆర్టీవో పరంధామరెడ్డి పలువురు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం నారా చంద్రబాబు నాయుడు పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీలో ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనేయులు, మాజీ శాసన సభ్యులు మక్కెన మల్లికార్జునరావు, నిశ్శంకర శ్రీనివాసరావు, అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ -జనసేన - బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి: స్థానిక రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావు కేక్ కట్ చేశారు. టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మాచర్ల: తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎన్డిఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, యనముల కేశవరెడ్డి, విద్యా ధరణి మురళి, నక్షత్రపు ప్రసాద్, కొమెర దుర్గారావు, నేరేటి వీరాస్వామి, మంజుల వెంకటేశ్వర్లు, పఠాన్ బాబు ఖాన్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ రూరల్ : చంద్రబాబు నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్షగా అభివర్ణించారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వినుకొండ తెలుగుదేశం కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు. జూన్-4 తర్వాత ముఖ్య మంత్రిగా ఆయన నవ్యాంధ్ర ప్రదేశ్ నవశకానికి శ్రీకారం చుట్టబోతున్నారని స్పష్టం చేశారు. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు 74వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి కేక్ కట్ చేసి చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆ దిశగా ఎమ్మెల్యేగా జీవీ, ఎంపీగా లావు ఘన విజయం సాధించాలని, ఈ రెండు స్థానాలను భారీ మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా అందిస్తామని తెలిపారు. అనంతరం మాట్లాడిన జనసేన నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు ఈ ఎన్నికల్లో జీవీ ఆంజనేయులు గెలుపును తమ పార్టీ, పవన్‌కల్యాణ్ విజయంగా భావిస్తామన్నారు. జీవీ గెలుపు కోసం ప్రాణం పెట్టి పని చేస్తామని హామీ ఇచ్చారు.

దుర్గి: మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. దుర్గి టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు బర్త్ డే కేక్ కట్ చేసి పంచి పెట్టారు. బాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దుర్గి పట్టణ అధ్యక్షుడు పగడాల చెన్నా మాట్లాడుతూ విజనరి ఉన్న నాయకుడు స్వర్ణాంధ్ర ప్రదేశ్ అభివృద్ధి ప్రధాత టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అనంతరం స్వీట్, హార్ట్ పంపిణీ చేశారు. సొసైటీ ప్రెసిడెంట్ కటకం రాంమోహనరావు, మాజీ సర్పంచ్ బొజ్జా నరసింహారావు, శెట్టిపల్లి నరసింహారావు, వెంకటేష్, సూరె కృష్ణ, శ్రీహరి, మల్లె వెంకటేశ్వర్లు, జక్కా కొండలు, బొల్లేదుల శాంతి, సూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన్న చెన్నయ్య, రుద్రాల రవి, రాయపాటి సోములు తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు: పెదకూరపాడు మండల పరిధిలోని లింగంగుంట్ల, బలుసు పాడు, లగడపాడు, కంభంపాడు వివిధ గ్రామాలలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం, నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, యువ నాయకులు మేదరమెట్ల సౌమత్ చౌదరి, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, వడ్లమూడి అప్పారావు, గళ్ళ బాబు, ఎన్ఆర్ఐ మాగులూరి భాను ప్రకాష్, అజీముల్లా, వట్టికూటి శివయ్య పాల్గొన్నారు.

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతల లోని టీడీపీ కార్యాలయంలో చంద్ర బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, రామకృష్ణ, కాయితి రవి, పల్లెర్ల లక్ష్మారెడ్డి, రాజ్కుమార్, శివయ్య, చేర్రెడ్డి కృష్ణారెడ్డి, థామస్, శ్యాం, అప్పయ్య, సిద్దయ్య, శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురజాల: మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు శనివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురజాల అసెంబ్లీ కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ పాల్గొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పార్టీ సీనియర్ నాయకుడు పులుకూరి కాంతారావు, మాజీ సర్పంచ్ గడిపూడి చెన్నయ్య, పట్టణ అధ్యక్షుడు అడపా శ్రీనివాసరావు, పోటు నాగేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలకు అండగా టీడీపీ సూపర్ సిక్స్



విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు మేలు చేసే బాధ్యత మాది అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 15వ డివిజన్‌లో సుమారు 200 మంది వైసీపీ నాయ కులు శనివారం టీడీపీలో చేరారు. పెమ్మసాని, నసీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరగగా టీడీపీ ప్రజా సంక్షేమ కార్యక్రమాల నుంచి పార్టీలోకి వస్తున్నట్లు కార్యకర్తలు తెలిపారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ డివిజన్‌లో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, తాగునీటి సమస్యతో ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆయన గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ ద్వారా ప్రజలకు మేలు చేయడమే గాక రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కరించే బాధ్యత తాము తీసుకుంటామని తెలిపారు. నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారంలో ఉండగా ముస్లిం మహిళలు ధైర్యంగా ఉండేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నంబూరు సుభాని, గుంటూరు నగర టీడీపీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చంద్రబాబుతోనే సాధ్యం
: మాజీ మంత్రి కన్నా, ఎంపీ లావు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: మాదిగల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ, ఎంపీ, నరసరావుపేట పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయులు అన్నారు. సత్తెనపల్లి పట్టణం రఘురాం నగర్ ప్రజా వేదిక నందు నియోజకవర్గస్థాయి మాదిగల ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కన్నా ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్నా మాట్లాడుతూ గత ఐదు ఏళ్లుగా చూస్తున్నాం. జగన్ పాలనలో దళితులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని అందరినీ మోసం చేసిన ఘనత అది ఒక్క జగన్ కే చెందుతుందన్నారు. దళితులను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన వాళ్లకే ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ ఏదైనా ఉంది అంటే అది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. జగన్ రెడ్డి పాలనలో దళిత బహుజనులకు తీరని ద్రోహం చేశారన్నారు. సంక్షేమ పథకాలు పొందటం ప్రజల హక్కు జగన్ వేసే భిక్ష కాదు. 27 పథకాలు రద్దుచేసి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు నవరత్నాలకు మళ్లించిన జగన్ రెడ్డికి ఓటు అడిగే హక్కు కూడా లేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగన్ రెడ్డి పాలనకి స్వస్తి పలికి తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకుని సమాజంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందాం... అభివృద్ధిని సాధించుకుందాం.. అని తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థిగా నన్ను, పార్లమెంట్ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలుకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

పార్లమెంట్ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం తెలుగుదేశం ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్న అన్ని పథకాలు అమలు చేస్తామని తెలియజేశారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాల రావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్, దళిత నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీలకు అన్యాయం చేసిన వైసీపీకి గుణపాఠం తప్పదు

- ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

విశాలాంధ్ర-దుర్గి: బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసిన వైసీపీ ప్రభుత్వానికి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఐక్యంగా ఉండి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణ మూర్తి అన్నారు. మండల కేంద్రమైన దుర్గిలోని షాదిఖానలో శనివారం ఏర్పాటు చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి చేసిన, రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రానికి అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీలోనే బీసీలకు రాజ్యాధికారం, గౌరవం దక్కిందన్నారు. జగన్ ప్రభుత్వంలో బీసీలకు పదవులకు తగ్గ గౌరవం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 20 రోజులు ప్రతి ఒక్కరూ కష్టపడి ప్రజల చేత సైకిల్ గుర్తు పై ఓటు వేసే విధంగా సూపర్ సిక్స్ పథకాల పై అవగాహన కల్పించి ఎమ్మెల్యేగా జూలకంటి బ్రహ్మారెడ్డిని, ఎంపీగా లావు శ్రీకృష్ణదేవ రాయలను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలను కోరారు. చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. దుర్గి పట్టణ అధ్యక్షుడు పగడాల చెన్నా రక్తదానం చేశాడు. సింగు నాగేశ్వరరావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, వీరాస్వామి, సూరె కృష్ణ, జనసేన ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి పులిహరి, తోటకూర శ్రీను, రుద్రాల రవి, భవన్నారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు వెలిదండి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కిరాయిలు పెంచే ప్రసక్తే లేదు : కోటేశ్వరరావు

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలోని ప్రముఖ వ్యాపారాలలో దాల్ మిల్స్ ప్రథమ స్థానంలో ఉన్న సంగతి అందరికీ సుపరిచి తమే ఎన్నో ఏళ్లుగా దాల్ మిల్లర్స్ మరియు అనుబంధ వ్యాపారస్తు లతో వారి వారి అసోసియేషన్, యూనియన్‌తో ఎటువంటి వివాదాలు లేకుండా సత్సంబంధాలు కొనసాగిస్తూ వ్యాపా రాలు నిర్వహిస్తూ వస్తున్నామని దాల్ మరియు ఆయిల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు అన్నారు. స్థానిక దాల్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన టువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మా దాల్ మిల్లర్స్ వ్యాపారస్తులకు దగ్గరగా పని చేసే వ్యాపారాలలో లారీ యూనియన్ ప్రథమ స్థానంలో ఉంటుంది వారితో మేము ఎంతో మంచి అనుబంధం కొనసాగిస్తూ వారితో ప్రతిరోజు కలసిమెలసి పనిచేస్తూ వచ్చాం. వారు కూడా మాకు మద్దతు ఇస్తూ వచ్చారు. వారు ఇటీవల కాలంలో ఉన్నపళంగా పదేపదే లారీ కిరాయిలు పెంచమని కోరుతున్నారు. మార్కెట్లో ఇతర పట్టణాలలో ఉన్న కిరాయిల కన్నా వినుకొండ యూనియన్ లో ఉన్న కిరాయిలు ఇప్పటికే 25 నుండి 50% వరకు అధికంగా ఉన్న విషయం తెలియజేస్తున్నాం. అయినా కూడా వారు ఇప్పుడు ఉన్న కిరాయిల మీద మరింతగా పెంచాలని డిమాండ్ చేయడాన్ని మేము ఖండిస్తున్నాము. మేము మా వ్యాపారాలు కొనసాగించడానికి వేరే యూనియన్ల ద్వారా లారీలు పెట్టామని అక్కసుతో వారు దౌర్జన్యంగా ఆ లారీని తీసుకుని వెళ్లి వారి యూనియన్ ఆఫీసులో బంధించిన సంఘటన శుక్రవారం జరిగింది. నాగపూర్ కి నరస రావుపేట నుండి వినుకొండ వచ్చి సరుకు ఎత్తుకుంటే క్వింటాకు 200 అయితే అదే లోకల్ లారీ యూనియన్ కింటాకు 250 తీసుకుంటు న్నారు. ఈ విధంగా ప్రతి పట్టణంలోని లారీ యూనియన్లకు వినుకొండలోని లారీ యూనియన్లకు కిరాయిలు చాలా వ్యత్యాసం కనబడుతుంది. గత ఐదు ఏళ్లుగా ఒక్కొక్క మిల్లు యజమాని 5 నుండి 10 లక్షల రూపాయలు నష్టపోతున్నారు. మా పట్టణ పోలీసు వారు మీ లారీలకు పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. మీరు లారీలు ధైర్యంగా పెట్టమని మేము పత్రికా ముఖంగా తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు ఇమ్మడిశెట్టి నాగేశ్వర రావు, పెండేల వెంకట పుల్లారావు, కార్యదర్శి పెండేల వెంకట సురేష్ బాబు, ఉపాధ్యక్షులు అచ్యుత రామ సుబ్బారావు, సంయుక్త కార్యదర్శి అన్నాసుందర్రావు, పరుచూరి ప్రకాశరావు, కోశాధికారి మేడం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ అధికార ప్రతినిధిగా రాంబాబు

విశాలాంధ్ర-పెదకూరపాడు: పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధికారి ప్రతినిధిగా రాంబాబుని నియమించి నియామక పత్రం అందజేసినట్టు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు. అనంతరం పెదకూర పాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అత్తిమల్ల రమేష్, బెల్లం కొండ రాంగోపాల రావు, గల్లా బాబురావు, మద్దినేని వెంకట సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీఆర్ ప్రసాద్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎస్‌వీఆర్ ప్రసాద్ పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా శనివారం పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గుంటూరు ఉప విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎస్‌వీఆర్ ప్రసాద్ విద్యాశాఖకు ఎనలేని సేవ చేశారని, కంప్యూటర్ ఆపరేటర్‌గా డీఎస్‌స సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మొదలగు అనేక విషయాలలో విద్యా శాఖకు ఎనలేని సేవ చేశారని అన్నారు. డీసీబీ సెక్రటరీ లలిత ప్రసాద్ మాట్లాడుతూ నీతినిజాయితీగా ఉద్యోగ నిర్వహణ చేస్తూ అందరి మన్నన పొందారని అన్నారు. ఉర్దూ డీఐ ఎండీ ఖాసీం మాట్లాడుతూ ఉర్దూ ఉపాధ్యాయులకు కూడా ప్రతి విషయంలో సహాయకారిగా ఉండేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రధానో పాధ్యాయులు తిరుమలేశ్, విజయలక్ష్మి, ఆర్జేడీ కార్యాలయ సిబ్బంది, డీఈఓ కార్యాలయ సిబ్బంది, ఏపీ ఎస్ఎస్ఏ సిబ్బంది, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ స్థలాన్ని కాపాడండి

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ గ్రామ బూరల కాలనీలో ఉన్న కమ్యూనిటీ స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు వైసీపీ తాడికొండ నియోజకవర్గ అభ్యర్థి మేకతోటి సుచరితను వేడుకున్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం బీసీ కాలనీలో ఆమె పర్యటించారు. బూరల కాలనీలో ప్రభుత్వ కమ్యూనిటీ స్థలాన్ని కొందరు ప్రబుద్ధులు ఆక్రమించుకొని తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని కాలనీ వాసులు వాపోయారు. 2005లో పేదలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల స్థలాలను మంజూరు చేసిందని అన్నారు. చాలాకాలంగా ఇక్కడ నివాసం ఉంటున్నామని, శుభ కార్యాలు చేసుకోవాలంటే చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అయితే గ్రామానికి చెందిన కొందరు వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కమ్యూనిటీ స్థలానికి పట్టాలు ఇప్పించారని, ప్రశ్నించే వారిపై దాడులకు దిగుతూ కేసులు పెడుతూ కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని వాపోయారు. వైసీపీ నాయకులు, రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని కమ్యూనిటీ స్థలాన్ని కాపాడి అభివృద్ధి చేయాలని కాలనీవాసులు వేడుకున్నారు. మీకు అండగా ఉంటానని సుచరిత భరోసా ఇచ్చారు.

మహిళల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-బెల్లంకొండ: మహిళా సాధికారిత మహిళల అభ్యున్నతి టీడీపీతోనే సాధ్యమవుతుందని పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ సతీమణి లావణ్య అన్నారు. స్థానిక మండల కేంద్రమైన బెల్లంకొండలో తిరుపతమ్మ తల్లి, గంగమ్మ తల్లి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భ ంగా కేకును కట్ చేసి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ ఆప్యాయంగా అందరిని పలకరిస్తూ సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పిస్తూ మహిళల అభివృద్ధి కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ ను, నరసరావుపేట పార్లమెంటు కూటమి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.మండల బీసీ సెల్ అధ్యక్షుడు గుంజ గంగారావు, టీడీపీ నాయకులు ఓచ్ ఆనందు, సత్యనారాయణ, రసూలు, జబ్బారు, సముద్రం, ఇబ్రహీం, బిజెపి జనసేన టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో పేదలకు కలగా మిగిలిన సొంతింటి కల

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పేదలకు సొంతింటి కల సాకరం చేస్తానని సీఎం జగన్ మోసపు హామీలతో పేద ప్రజలను ఐదేళ్ల పాటు మభ్యపెట్టారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పేద ప్రజలకు కనీస అవసరాలు కల్పించటంలో విఫలమయ్యారని మండి పడ్డారు. 'ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ సొంతింటి కల నెరవేరుస్తా..' అని జగన్ చెబితే నమ్మి ఓట్లు వేసిన పాపానికి పేదలకు రిక్తహస్తలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదేళ్లలో 25 లక్షల గృహాలు నిర్మిస్తామ'ని గొప్పలు చెప్పారని, ఇదే విషయాన్ని గొప్పగా నవరత్నాల మ్యానిఫెస్టోలోనూ ముద్రించారని గుర్తు చేశారు.

ఆన్‌లైన్ నమోదు ఇబ్బందులు తొలగించాలి : ఫ్యాప్టో

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విద్యార్థుల మార్కులు ఆన్లైన్ చేయు విధానంలో ఈ సంవత్సరం కొత్తగా మార్పులు చేసింది. ఈ విధానంలో హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో విద్యార్థుల పరీక్షల మార్కులు నమోదు చేయుటంలో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె కోటేశ్వరరావు, రాష్ట్ర పూర్వ కార్యదర్శి పోటు శ్రీనివాసరావు తెలిపారు. పర్సనల్ రిజిష్టర్లో నమోదు చేసే విధానంలో కాకుండా హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో 4 ఎఫ్ఎ, ఎస్ఎ అన్నీ పరీక్షల మార్కులు, కో కరికులర్ యాక్టివిటీస్ మార్కులు నమోదు చేయవలసివస్తుంది. పాఠశాలల్లో రోల్ ఎక్కువగా వున్నచోట ఈ నమోదుకు చాలా సమయం కేటాయించవలసి వస్తుందన్నారు. అన్ని సబ్జెక్టులు అన్ని పరీక్షలు ఆన్లైన్‌లో ఇప్పుడు 23 ఏప్రియల్ లోపల ఈ వివరాలు నమోదు చేయడం సాధ్యమైన పనికాదు అని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) అభిప్రాయపడుతుందన్నారు. కావున కంప్యూటర్లో ఒక కమాండ్ రూపొందించి ఆటోమెటిక్గా అన్నీ మార్కులు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులో పొందుపరచే విధంగా జనరేట్ అయ్యే చర్యలు చేపట్టగలరని కోరారు.

టీడీపీలోకి మున్సిపల్ కౌన్సిలర్ అవ్వారు చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అవ్వరూ శ్రీనివాసరావు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అయ్యారు. ఆయనతో పాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ తెలుగుదేశం పార్టీ కండువా కప్పి కన్నా పార్టీలోకి ఆహ్వానించారు.

సైకిలెక్కిన మాజీ సర్పంచ్ చెన్నయ్య

విశాలాంధ్ర-గురజాల: గురజాల నగర పంచాయతీ మాజీ సర్పంచ్ గడిపూడి చెన్నయ్య శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే, రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమ క్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ ప్రభుత్వంలో గురజాలలో జరిగిన అభివృద్ధి అజెండాగా ముందు కెళ్తాం అని, నాలుగున్నర సంవత్సరాలుగా అభివృద్ధికి దూర ంగా ఉన్న గురజాలను రానున్న ఎన్నికల్లో యరపతినేని గెలుపుతో మరలా అభివృద్ధి గాడిలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

గడపగడపకు వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండల కేంద్రం శావల్యాపురం గ్రామంలో వైయస్ఆర్సీపీ అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు కుమార్తె మణికుమారి, కోడలు స్వప్న వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని శనివారం గ్రామ పార్టీ నాయకులతో కలసి ప్రారంభించారు. ముందుగా దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఐదే ళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రం పంపిణీ చేశారు. రానున్న ఎన్నికలలో తమ పవిత్రమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రలోభాలుపై ఓటర్లు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్నికల ప్రలోభాలతో మభ్యపెడుతున్న పార్టీల పట్ల ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పీఎస్ మూర్తి సూచించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఎన్నికల ప్రలోభాలు-పార్టీలు'అనే అంశంపై చర్చా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా పీఎస్ మూర్తి మాట్లాడుతూ సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన రాజధాని అమరావతి నిర్మాణం గందర గోళంలో పడ్డా కేంద్రం నోరు విప్పలేదని, పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును కార్పొరేట్ల చౌక బేరానికి బలిపీఠంపై ఉంచబ డిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యావేత్త పోతురాజు మాట్లాడుతూ వ్యవస్థీకృతమైన అవినీతి ఫలితంగా పేదలు మరింత పేదలుగా దిగజారుతుంటే కొద్ది శాతం దోపిడీదారుల చేతుల్లో దేశ సంపద కేంద్రీకృతమైందన్నారు. ఈ చర్చలో కొండా శివరామిరెడ్డి, అమరాచారి, డీటీ సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ప్రగతికి సోపానాలు



విశాలాంధ్ర-పొన్నూరు : సాధారణ తనిఖీల్లో భాగంగా పాత పొన్నూరులోని గ్రంథాలయాన్ని గుంటూరు జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సుబ్బా రత్తమ్మ శనివారం సందర్శించారు. గ్రంథాలయంలో అన్ని వసతులు, రికార్డులు పరిశీలించి బాగున్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ గ్రంథాలయ అధికారి అయిన కృష్ణమోహన్‌ను అభినందిం చారు. గ్రంథాల యంలో ఎన్నో మౌలిక సదుపాయాలు ఉండటం పాఠకుల అదృష్టమ న్నారు. గతంలో గ్రంథాలయాలు పాఠకులతో కళకళలాడుతూ ఉండేవని, ఇప్పుడు అలా లేదని, ప్రభుత్వాలు ఎంతో వ్యయ ప్రయాసాలు ఓడ్చి గ్రంథాలయాలు రన్ చేస్తున్న ప్రజల్లో ఇప్పటికీ అవగాహన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులు ఐదో తరగతి నుండి గ్రంథాలయంలో బుక్స్ చదవటం అలవాటు చేసుకుంటే ఎంతో విజ్ఞానం వివేకం మానవతా విలువలు నేర్చుకుంటారని సూచించారు.

జేబీపీ అభ్యర్థి జొన్నలగడ్డ నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి: జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా శనివారం జొన్నలగడ్డ విజయ్ కుమార్ నామినేషన్ వేశారు. సత్తెనపల్లి పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. కార్యకర్తలు వెంటరాగా అయన రెండు సెట్ల నామినేషన్లు ను రిటర్నింగ్ అధికారికి అందచేశారు.

టీడీపీలో భారీ చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోశనివారం బొల్లాపల్లి మండలం, రేమిడిచర్ల, చెంచు గూడెం గ్రామం నుండి రాష్ట్ర చెంచు సంక్షేమ సంఘం అధ్యక్షులు నందికొండ శ్రీను వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. వినుకొండ నియోజకవర్గ టీడీపీ జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జీ.వీఆంజనేయులు వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్ కండువా కప్పి ఆహ్వానించారు.

వినుకొండ : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం గరికపాడు గ్రామం నుంచి వైసీపీ నుంచి ఆ గ్రామ ఉపసర్పంచ్ ప్రభుదాస్‌తో పాటు దాదాపు 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివప్రసాద్, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు, మాచవరం మండలం గోవిందాపురం గ్రామంలోని వివిధ సామాజిక వర్గాలకి చెందిన 25 కుటుంబాలు గడిపూడి సైదులు ఆధ్వ ర్యంలో గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీ లోకి చేరారు. యరపతినేని శ్రీనివాసరావు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. తలారి రాజేష్, సోమరాజు పార్టీలో చేరారు.

వైసీపీలో పలువురు చేరిక

విశాలాంధ్ర-అమరావతి: మండలంలోని వైకుంఠపురం గ్రామానికి చెందిన జనసేన, టీడీపీ కార్యకర్తలు ముత్తనపల్లి నాగేశ్వర రావు (మాజీ సొసైటీ అధ్యక్షులు), జొన్నలగడ్డ శ్రీనివాసరావు, షేక్ యాసిన్, ఆకారపు గోపి, టీడీపీకి చెందిన గంగోలు మరియదాసు తదితరులు వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం పనిచేయాలని సూచించారు.



పెదకూరపాడు: అచ్చంపేట మండలం చల్లగరిక గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు మందా వెంకటరత్నం, గాలియ్య, బాబురావు, ఇమ్మానియేల్, బాల యేసు, శ్రీనివాసరావు, కొండ్రు రోశయ్య, సుధీర్, నగరికంటి పిచ్చయ్య తదితరులు వైఎస్సార్సీపీలో చేరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అచ్చంపేట మండల వైసీపీ కన్వీనర్ చిలకా చంద్రయ్య, నెల్లూరు చంద్రబాబు, షేక్ బాజీ, జెడ్పీటీసీ సభ్యులు విజయ ప్రతాప్ రెడ్డి, ఎంపీపీ కృష్ణనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని 6 వార్డుకు చెందిన వడియా రాజులు, దాసరి కులానికి సంబంధించి శనివారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. 6వ వార్డు ఇన్‌ఛార్జ్ ఇల్లూరి వెంకయ్య, బత్తుల శివబాల, ఉప్పు శివయ్య, మహంకాళి లక్ష్మి తదితరులు వైసీలో చేరారు.

నరసరావు పేట పట్టణంలో కాటన్ సెర్చ్

విశాలాంధ్ర-నరసరావుపేట: నరసరావుపేట పట్టణం వన్ టౌన్ పరిధిలోని వరవకట్టలో ఎన్ని కల పురస్కరించుకొని పోలీసులు శని వారం కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కాటన్ సెర్చ్‌లో వరవ కట్ట ప్రాంతంలో సరైన ధ్రువపత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను పోలీసులు స్వాధీనం చేసుకొని, ముగ్గురు రౌడిషీటర్లను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నరసరావు పేట వన్ టౌన్ టూ టౌన్ రూరల్ సీఐలు, పోలీసు సిబ్బంది, బిఎస్ఎఫ్ టీమ్ పాల్గొన్నారు.

జీవి తనయుడు ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక అంకాలమ్మపేట నందు శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ పథకాల గురించి వివరిస్తు వారి సమస్యలు తెలుసుకుంటున్న వినుకొండ నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి జీవి ఆంజనే యులు తనయుడు గోనుగుంట్ల హరీష్ బాబు మరియు జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ నిశ్శంకర శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన-బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

గొడవల్లో తలదూర్చి జీవితాలు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థులు, ఉద్యోగులు, యువకులు ఎన్నికల గొడవల్లో తలదూర్చి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు అన్నారు. భద్రతా బలగాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని కనమర్లపూడి, గుర్రంవారి పాలెం గ్రామాలలో కేంద్ర బలగాలతో శనివారం కవాతు నిర్వహించారు. రూరల్ సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయనతో పాటు ఎస్ఐ చల్లా సురేష్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు



విశాలాంధ్ర - వినుకొండ : అగ్ని మాపక వారోత్సవాలలో ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం వినుకొండ అగ్ని మాపక కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా శర్మ స్కూలు ప్రిన్సిపాల్ శర్మ, గీతాంజలి స్కూల్ కిషోర్ విద్యార్థులు రావటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్యాస్ సిబ్బంది, పెట్రోల్ బంక్ సిబ్బంది, ప్రజలు, స్కూలు పిల్లలు పాల్గొన్నారు. విద్యార్థులకు వినుకొండ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి నాగేశ్వరావు ప్రసంగిస్తూ అగ్నిప్రమా దాల నుండి అరికట్టవచ్చు నని సామాన్య ప్రజలు సైతం ఎలా ప్రమాదం నుంచి తప్పించు కోవాలో మెలకువలు అక్కడే ఉన్న విద్యార్థులకు డాక్టర్స్‌కు మహిళా నర్సులకు మహిళలచే ప్రాక్టికల్‌గా నేర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి నాగేశ్వరావు, లీడింగ్ ఫైర్ మాన్స్ డి ప్రకాశరావు, పాల్గొన్నారు.

ఆస్తి కి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి

యావన్మందికి తెలియజేయునది ఏమనగా పల్నాడు జిల్లా, పిడుగురాళ్ల కాపురస్థులు అయిన నా క్లయింట్లు **పిల్లి నారాయణ రెడ్డి** మరియు **పిల్లి వేంకటేశ్వర రెడ్డి** గార్లకు సంబంధించిన వారి ఆస్తి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు అయిన **దస్తావేజులు నెం.7544/2009 & 3128/1992** (పిడుగురాళ్ల ఎస్.ఆర్.ఓ.నందు రిజిష్టర్ అయిన దస్తావేజులు) పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నున్న ఫోటోస్టాట్ సెంటర్ నందు పోగొట్టుకొని వున్నారు. కావున ఎవరికి అయిన దొరికినచో ఈ క్రింద నంబరుకు తెలియపరచగలరు.

కొలిశెట్టి అశోక్ కుమార్
పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం, పల్నాడు జిల్లా
సెల్ : 9032278270